కర్నూలు | నంద్యాల
వార్త
30 సెప్టెంబర్ , 2024 సోమవారం పేజీలు 4

# మాదాసి-మాదారి కురువలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

**ఆదోని,సెప్టెంబరు 29, ప్రభాతవార్త**

మాదాసి-మాదారి కురువలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. ఆదివారం స్థానిక బీరప్ప దేవాలయంలో ఏపి మాదాసి-మాదారి కురువ ఎస్‌సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు డి రంగన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు పరచడానికి అన్నిరకాల చర్యలు చేపట్టడానికి అధికార యంత్రంతో మాట్లాడుతానన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎన్‌డిఏ కూటమి సిఎం చంద్రబాబునాయుడు



మాదాసి-మాదారి కురువలకు కులధృవీకరణ పత్రాల మంజూరు కొరకు చర్యలు చేపడతామని అన్నారన్నారు. వాటి అమలు కొరకు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. అవసరమైతే అసెంబ్లీ సమావేశాల్లో ఒక్కసారి కాదు వందసార్లు మాట్లాడతానన్నారు. మాదాసి-మాదారి కులస్తులు చేసే ఉద్యమంలో తాను ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం వినతిపత్రం అందచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజుగౌడ్,రాష్ట్ర అధ్యక్షులు సోమలింగ,రాష్ట్ర నాయకులు దర్గన్న,రాజశేఖర్,జిల్లా అధ్యక్షుడు మాన్వి దేవేంద్రప్ప,తిమ్మప్ప,బసవరాజు,మల్లి, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు మన్‌కి బాత్‌ను..వీక్షించాలి

**: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**

**ఆదోని,సెప్టెంబరు 29, ప్రభాతవార్త**

ప్రతిఒక్క భారతీయుడు మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. ఆదివారం పట్టణంలోని 39వ వార్డులో గల 100వ పోలింగ్ బూత్‌లోని బిజెపి అర్బన్ అధ్యక్షులు జిందేసాయి కుమార్ అధ్యక్షతన జరిగిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల చివరి ఆదివారం సామాన్య ప్రజలతో నరేంద్రమోడీ మాట్లాడడం దేశ ప్రజలందరికి గర్వకారణమని అన్నారు. ఆదోనిలో కూడా ఓ బాలిక భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఒక ఆకుపై భగత్‌సింగ్ యొక్క చిత్రాన్ని చెక్కిందని ఈ విషయాన్ని ప్రధానమంత్రి కార్యాలయానికి మెయిల్ చేశానని త్వరలో ఈ విషయంపై మోడీ కూడా మాట్లాడడం జరుగుతుందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ మాట్లాడుతూ దేశంలో వివిధ రకాలుగా స్వచ్ఛంధంగా సేవలందిస్తున్నటువంటి వారి గురించి మాట్లాడడం ప్రతిఒక్కరికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్రకుమార్,రూరల్ అధ్యక్షులు వేణుగోపాల్, మధుసూదన్‌శర్మ,మహదేవ్,మల్లికమ్మ,జిందే ప్రకాష్, సిద్దప్ప,నారాయణ, ఈరన్న,రాహుల్,హుస్సేని తదితరులు పాల్గొన్నారు.



# సోలార్ షాక్...!

- **మాట నిలబెట్టుకోలేని అధికారులు**
- **సోలార్ విద్యుత్ పనులు ప్రారంభం**
- **సోలార్ పనులను అడ్డుకుంటామంటున్న గ్రామస్తులు**

**పైపాలెం గ్రామ పరిధిలో ఉన్న.. సాగు పొలం కొంత, ఆ కొంతలో కొంత గట్టు మరి మా బతుకులు ఎలా గడవాలి, మాకు ఇక్కడ సోలార్ వద్దు సార్ అని చెబుతున్నా.. పనులు మొదలుపెట్టారు. గ్రామంలో మెజార్టీ ప్రజల అభిప్రాయ సేకరణ తర్వాతే పనులు ప్రారంభిస్తామని చెప్పిన అధికారులు మాట నిలబెట్టుకోలేదు. మా గొర్రెలు, పశువులు ఎక్కడికెళ్లాలి అంటూ గ్రామస్తులు సోలార్ విద్యుత్ పనులను అడ్డుకోవడానికి సిద్ధమవుతున్నారు.**



**మిడుతూరు, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** మిడుతూరు మండలంలోని నాగలూటి, పైపాలెం, మాసాపేట పరివాహక ప్రాంతాల్లోని దాదాపు 1150 ఎకరాల విస్తీర్ణంలో ఒక కంపెనీ సోలార్ విద్యుత్ ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో సిద్ధమయ్యింది. దీంతో ఆయా గ్రామ ప్రజలకు సోలార్ షాక్ ఇచ్చింది. సోలార్ నిర్మాణం కోసం అప్పటి జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ దాసు, తహసీల్దార్ ప్రకాష్‌ఆబులు పై పాలెం పరిధిలోని గట్టు ప్రాంతాన్ని పరిశీలించేందుకు వచ్చారు. అయితే అప్పుడు ప్రజా సంఘాలు, ప్రజలు అడ్డుకొని సర్పంచుల తీర్మానం లేకుండా సోలార్‌కు భూమి ఎలా కేటాయిస్తారని నిలదీశారు. దీంతో ప్రజల అభిప్రాయ సేకరణ చేసి ఇక్కడ సమస్యలు అభ్యంతరాలు పరిగణలోకి తీసుకుని సంబంధించిన నివేదికను అప్పటి జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అయినా ఇక్కడ సోలార్ వద్దు సార్ ఈ ప్రాంతంలో ఉన్నది రైతులు, పశువులు, గొర్రెలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఉన్న కొంత గట్టు పొలంలో సోలార్ నిర్మిస్తే వాటికి గ్రాసం ఉండదు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో భారీ విద్యుత్ స్తంభాలు తీగల వల్ల పొలాలు డిమాండ్ పడిపోతుందని, వేడి అధికమవుతుందని, సోలార్ కాకుండా ఇతర పరిశ్రమలు ఏర్పాటు చేయండి కానీ సోలార్ మాకు వద్దంటూ ప్రజలు అప్పట్లో అడ్డుకోవడం జరిగింది. గ్రామలంఠ త్వరలో ప్రజాభిప్రాయ సేకరణ చేపడతామని, మీరు చెప్పిన సమస్యలు పరిగణలోకి తీసుకొని చర్చిస్తామని, అప్పఇ జేసీ హామీ ఇచ్చారు. మరి ఇప్పుడు ఆ హామీని తుంగలో ఒక్కి ఎవరి అనుమతితో మా గట్టులో సోలార్ పనులు మొదలు పెట్టారని పైపాలెం గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రశ్నిస్తున్నారు. గ్రామ పరిధిలో వేలాది గొర్రెలు, పశువులకు మేత ఈ గట్టు ప్రాంతంలోనే లభిస్తుందని, ఇక్కడ సోలలార్‌ఏర్పడితే వాటిని ఎక్కడికి తీసుకువెళ్లాలని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా గట్టు ప్రాంతం దేనికి పనికిరాదని సోలార్‌కు కేటాయించడం అన్యాయమని, ఈ ప్రాంతంలో ఎంతో విలువైన అపార ఖనిజ నిక్షేపాలు ఉన్నాయన్నారు. అంతేగాకుండా వేలాది ఎకరాల పొలం సోలార్‌నిర్మాణానికి పోయిన అతి తక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, విలువైన గట్టు ప్రాంతం సోలార్ పాలు కానివ్వమని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సోలార్ పనులు ఆపి గ్రామస్తుల అభిప్రాయం తీసుకోవాలని లేదంటే పనులు అడ్డుకుంటామని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నష్టం కలిగించే పనులను సాగనివ్వమన్నారు. గ్రామంలో ఇప్పటికే టామ్ టామ్ వేయించామని, గ్రామస్తులంతా ఏకమై తీర్మానం మేరకు భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని వారన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని నంద్యాల ఎంపీ డాక్టంర బైరెడ్డి శబరి, టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లామని వారు చెప్పారు. అయితే హిటాచీ ఆ ప్రాంతంలో సోలార్‌పనుల కోసం చదును చేస్తుండగా అప్పుడే అక్కడ గడ్డి తింటున్న గొర్రెలు కాకా వికలమయ్యాయి. ఇక కొద్ది రోజుల్లో ఈ ప్రాంతంలో తమకు గడ్డి దక్కదనే విషయం తెలియని మూగజీవాలు చెల్లిచెదురై పోయాయి. వాటి భవిష్యత్, గ్రామ భవిష్యత్, ముందు ముందు ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# దేశానికి రాష్ట్రానికి ఉపయోగపడే టెక్నాలజీని తయారు చేయాలి

**- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు విద్యలోనే కాకుండా తమ చతురతను టెక్నాలజీ వైపు కూడా మళ్లించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులు దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడే టెక్నాలజీలను తయారు చేయాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సూచించారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం నందు పట్టణానికి చెందిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రోడ్ల మలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు టెక్నాలజీ గురించి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అలాగే ఆయన సతీమణి, రాష్ట్ర థ్రాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిలకు వివరించారు. విద్యార్థినిలు తయారుచేసిన ప్రాజెక్టును విన్న మంత్రి బీసీ దంపతులు విద్యార్థినిలను అభినందించారు. విద్యార్థినిలు రాష్ట్రంలో రోడ్ల మలుపుల వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని ఎలా నివారించాలో ఆలోచించి ఒక ప్రాజెక్టును తయారు చేశారు. ఈ ప్రాజెక్టు గురించి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దంపతులకు వివరించారు. మలుపుల వద్ద అటు వైపు వస్తున్న ఆ వాహనాన్ని ఇటు వైపు నుంచి వెలుతున్న వాహనదారులు ఎలా వాహనం వస్తుందో గుర్తించే విధంగా ప్రాజెక్టును తయారు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు తయారుచేసిన ప్రాజెక్టు రోడ్డు ప్రమాదాల నివారణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో రోడ్ల ప్రమాదాలు జరగకుండా ఈ టెక్నాలజీని ఉపయోగించే విధంగా ప్రయత్నిస్తామన్నారు. విద్యార్థులు దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడే టెక్నాలజీతో ప్రాజెక్టులు తయారు చేయాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తే శాస్త్రవేత్తలుగా మారుతారని ఆయన తెలియజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఇలాంటి టెక్నాలజీ ప్రాజెక్టులను తయారు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.





# ఆటోడ్రైవర్ల.. ఇష్టారాజ్యం..!

- **పరిమితికి మించి ప్రయాణికుల తరలింపు**
- **గతంలో ప్రమాదాలు జరిగినా పట్టించుకోని పోలీస్ అధికారులు**

**ఆలూరు రూరల్, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలో వర్షాలు లేకపోవడంతో పక్కనే ఉన్నటువంటి ఎల్లెల్సీ కింద పంటలు పండించిన రైతులు మిరప మరియు పత్తి పంటల కోతకు కూలీలను తీసుకువచ్చేందుకు ఆటో డ్రైవర్లు, జీపు వంటి చిన్న వాహనాల్లో అతి ఉత్సాహంతో వారి స్వార్థం కొరకు పరిమితికి మించి కూలీలను తరలిస్తున్నారు. అలాగే ఇక్కడ ఉండే కూలీలే కాకుండా పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా కూలీలను తరలిస్తున్నారు. అయితే కూలీలను తరలించే వాహనాలకు ఆర్టీవో అనుమతి కూడా లేకపోవడం గమనార్హం. గతంలో హత్తిబెళగల్ బస్టాండ్ దగ్గర ఇలాగే గూడ్స్ వంటి జీపులో కూలీలను తరలిస్తున్న వాహనం ప్రమాదానికి గురై హోలేబీడు గ్రామానికి చెందిన ఆరు మంది కూలీలు చనిపోయారని వారికి ఎలాంటి ఇన్సురెన్స్ రాకపోవడంతో వారి పిల్లలు ఆర్థిక ఇబ్బందులు రావడంతో మండలంలోని నాయకులు చందాలు వేసుకుని మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.



వాహనాలకు అనుమతి విషయం సంబంధిత ఆర్టీవో మరియు పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న వాహనాల పై స్థానిక పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గతంలో ప్రమాదాలు జరిగినా అధికారులు చర్యలు తీసుకోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇదే విషయం పై ఆలూరు ఎస్ఐ నరసింహులును వివరణ కోరగా గతంలో ఏమి జరిగిందో నాకు తెలియదని మున్ముందు ఇలా జరగకుండా పరిమితికి మించి ప్రయాణికులను, కూలీలను తీసుకువెళ్లే వాహనాల పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ద్విచక్రవాహనం నడిపే ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలి : ఏపీ హైకోర్టు జడ్జీ డా.జస్టిస్ మన్మథరావు

**కర్నూలు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ద్విచక్రవాహనం నడిపే ప్రతిఒక్కరు హెల్మెంట్ తప్పనిసరిగా వినియోగించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జీ అడ్మినిస్ట్రేటివ్ జడ్జి (కర్నూలు, నంద్యాల) డా.జస్టిస్ మన్మథరావు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా న్యాయస్థాన అవరణలోని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యాలయంలో టిజివి గ్రూప్ సహకారంతో ద్విచక్ర వాహనాలకు హెల్మెట్ పంపిణి కార్యక్రమంలో ఏపీ హైకోర్టు జడ్జి డా.జస్టిస్ మన్మథరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి కబర్ధి, జిల్లా కలెక్టరు పి రంజిత్‌బాషా, జిల్లా ఎస్పీ బి బిందుమాదవ్, జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి బి లీలా వెంకటశేషాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏపీ హైకోర్టు జడ్జీ అడ్మిని స్ట్రేటివ్ జడ్జీ డా.జస్టిస్ మన్మథరావు మాట్లాడుతూ హైకోర్టు అదేశాల మేరకు ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. గతంలో నేను హైదరాబాద్‌లో న్యాయవాదిగా ప్రాక్టిస్ చేసుకున్న క్రమంలో వివిధ ప్రాంతాలకు ద్విచక్రవాహనం మీద ప్రయాణం చేయాల్సి వచే ్చదని అప్పుడు హెల్మెట్ వాడకం అలవాటుగా ఉండడం వల్ల ప్రమాదాల నుంచి బయటపడడం జరిగిందన్నారు. ప్రజలు వారి దినచర్యలో భాగంగా పనుల రిత్యా బయటకు రావడం జరుగుతుందని అప్పుడు పలు రోడ్డు ప్రమాదాలు ద్విచక్రవాహనాల ద్వారా జరుగుతున్నాయని గుర్తించిన ఏపీ హైకోర్టు న్యాయస్థానం ద్విచక్రవాహన ప్రమాదాల నివారణకు హెల్మెంట్ తప్పనిసరి చేయడం జరిగిందన్నారు. అందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ టిజివి గ్రూప్ సహకారంతో 200 మంది ద్విచక్రవాహనదారులకు హెల్మెంట్‌లు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టరు రంజిత్ బాషా మాట్లాడుతూ ద్విచక్రవాహనం నడిపేవారు హెల్మెంట్‌ను ఒక ఇబ్బందిగా భావించి హెల్మెంట్ వాడడం లేదని కానీ హెల్మెంట్ ధరించడం వల్ల పెద్ద ప్రమాదంలో సైతం చిన్నగాయాలతో బయటపడే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రతినెలలో ఒకసారి రమదారి భద్రత సమావేశాలు నిర్వహించి వాహనదారులకు అవగాహన



కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలు వారు చేరాల్సిన గమ్యస్థానాలకు సరైన భద్రత ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. జిల్లా ఎస్పీ బి బిందుమాదవ్ మాట్లాడుతూ వాహనం నడిపేవారు హెల్మెంట్ వాడకం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు తలకు గాయాలు కాకుండా చిన్నదెబ్బలతో బయటపడే అవకాశం ఉందన్నారు. సుప్రీంకోర్టు అదేశాల మేరకు వాహన యాజమాన్యాలు కూడ వాహనం అమ్మేసమయంలో హెల్మెట్ తప్పనిసరి చేయడం వల్ల ద్విచక్రవాహనాల ప్రమాదాలు తగ్గడం జరిగిందన్నారు. జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి బి లీలా వెంకటశేషాద్రి మాట్లాడుతూ ఏపీ హైకోర్టు, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సూచనల మేరకు వాహనదారులకు హెల్మెట్ వాడకం పట్ల వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏపీ హైకోర్టు జడ్జీ, అడ్మినిస్ట్రేటివ్ జడ్జీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ ద్విచక్రవాహనదారులకు హెల్మెట్‌లు పంపిణి చేశారు. అనంతరం ఏపీ హైకోర్టు జడ్జీ, అడ్మినిస్ట్రేటివ్ జడ్జీ వారికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శాలువలతో సత్కరించారు. అంతకు ముందు ఏపీ హైకోర్టు జడ్జీ, అడ్మినిస్ట్రేటివ్ జడ్జీ వారు పోలీస్, స్కౌట్స్ గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు, టిజివి సంస్థ లీగల్ అడ్వయిజర్ శ్రీనివాసులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కురిసిన.. భారీవర్షం

- **మిరప.పత్తి పొలాల్లో నిలిచిన వర్షపునీరు**
- **పనికిరాకుండా పోతున్న పత్తి - ఆందోళన చెందుతున్న అన్నదాత**

**మంత్రాలయం,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో గతరెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఇందులో భాగంగా శనివారం అర్ధరాత్రి మండలంలో భారీవర్షం కురిసింది.ముఖ్యంగా మండలంలోని రాంపురం, కాచాపురం, మాధవరం, రచ్చుమర్రి, మాలపల్లి, వగరూరు, వి.తిమ్మాపురం, బూదూరు, సూగూరు, చిలకలడోణ,కల్లుదేవకుంట,చెట్నహళ్ళి,మంత్రాలయం తదితర గ్రామాల్లో ఈ భారీవర్షం కురిసింది.భారీవర్షం కురవడంతో మండలంలోని ఆయా గ్రామాల వాగులు, వంకలు పొంగిపొర్లాయి. వర్షపునీరు పంటపొలాల్లో వచ్చిచేరాయి. పత్తిపంట రైతుకు చేతికివచ్చే సమయంలో భారీవర్షం కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.రూ.లక్షల పెట్టుబడి పెట్టిన రైతులు చివరికి అతివృష్టితో మా పంటలు మొత్తం నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా మిరప పంటలో సైతం ఈ వర్షపునీరు వచ్చిచేరడంతో రైతులు ఏమిచేయాలో తెలియక దిగులు చెందుతున్నారు. వస్తేఅతివృష్టి, లేకపోతే అనావృష్టితో రైతులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదని వివిధ గ్రామాల రైతులు తెలియజేశారు.జిల్లా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు స్పందించి అతివృష్టితో పంటలు నష్టపోతున్న రైతులను గుర్తించి పంటనష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



# రైలు కిందపడి వ్యక్తి మృతి



**వెల్దుర్తి,సెప్టెంబర్29,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని డోన్ రైల్వేగేట్ సమీపంలోని ఈద్గా వద్ద ఆదివారం ఉదయం 9-30సమయంలో కాచిగూడ టూ యశ్వంత్‌పూర్ వెళ్తున్న వందేభారత్ రైలు కింద మస్తాన్‌వలి(74)అనే వృద్ధుడు పడడంతో అతని శరీర భాగాలు రైలు పట్టాలపై తునాతునకలై పడిఉన్నాయి.ఈ ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకున్న కర్నూలు రైల్వే పోలీసులు వెల్దుర్తికి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.అతని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెల్దుర్తి సిహెచ్‌సికి తరలించారు.ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ మహబూబ్‌బాష తెలిపారు.మృతుడు మస్తాన్‌వలి స్వగ్రామం మండల కేంద్రమైన క్రిష్ణగిరి గ్రామం అని తెలిసింది.ఇతను పట్టణ సమీపంలోని బ్రహ్మగుండం వద్ద గోవులను కాస్తూ జీవనం సాగిస్తున్నాడన్నారు.ఇతనికి భార్య రమిజాబి,నలుగురు కుమార్తెలు,ఇద్దరు కుమారులు ఉన్నారు.

# కమల్ హాసన్ యాక్టింగ్ మానుకో.. పార్థసారథి

- **నీకు చేతనైతే కేంద్ర నిధులు తెచ్చి అభివృద్ధి చెయ్..**
- **తెలుగుదేశం పార్టీని ఇక్కడ నాశనం చేయడం నీతరం కాదు..**
- **టిడిపి సీనియర్ నాయకుడు రంగస్వామి**



**ఆదోని,సెప్టెంబరు 29,ప్రభాతవార్త**

ఎమ్మెల్యే పార్థసారథి కమల్‌హాసన్ యాక్టింగ్ మానుకొని పార్థసారథిగానే నటించు అని టిడిపి సీనియర్ నాయకుడు రంగస్వామి అన్నారు. ఆదివారం తెదేపా కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ డాక్టర్ పార్థసారథి డాక్టర్‌గానే మాకు తెలుసు కానీ ఇప్పుడు ఇంజనీర్‌గా అయ్యారని అది కూడా నిన్న మధ్యాహ్నమే తెలిసిందని అన్నారు. మొన్న మున్సిపల్ హాల్‌లో విలేకర్ల సమావేశంలో మీనాక్షినాయుడు బంధువులు రంగస్వామి అన్నారు మీనాక్షినాయుడు బంధువు అనే ఎన్నికల ముందు నా ఇంటికి వచ్చి టిఫిన్ చేసి భోజనం చేశారని అప్పుడు గుర్తురాలేదా అని ప్రశ్నించారు. ఎన్నికలైన తర్వాత ఈ కమల్‌హాసన్ యాక్టింగ్ చేస్తున్నారని ఇది మానుకోవాలన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని నాశనం చేయడం నీతరం కాదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో వైసిపి నాయకుల అరాచకాలకు చిన్నహరివాణం గ్రామం వదిలి వెళ్లిన మా టిడిపి నాయకులు గోపాల్‌రెడ్డి అయితే ఇప్పుడు ప్రస్తుతం వైకాపా పార్టీకి చెందిన వారని అయితే వారిని బిజెపి పార్టీలో చేర్చుకుని వాళ్ల వెంబడి పెట్టుకుని వెళ్లడం ఎంతవరకు సమంజసమన్నారు. అప్పుడు మీకు వ్యతిరేకం చేసిన వాళ్లనే ఇప్పుడు మీరు పక్కన చేర్చుకుని వెంటేసుకుని తిరుగుతున్నారని అన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా మా నాయకులనే ఊర్లు వదిలించాలి అనుకున్నారేమో ఇలా చేయడం సరైంది కాదన్నారు. నువ్వు ఎన్ని చేసినా తెదేపా ప్రభుత్వం అధిష్టానం మాత్రం క్యాడర్‌ను దెబ్బతీసుకోదని అధిష్టానం ఎవరిని ఆదేశించినా గత ఎన్నికల మాదిరిగానే అందరు కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. మీకు కేంద్రంలో మంచి సత్సంబంధాలు ఉన్నాయని ఎన్నికల్లో చెప్పారు కదా ఇప్పుడు ఆదోని అభివృద్ధి కోసం కేంద్రం నుండి ప్రత్యేక నిధులను తెచ్చి ఆదోని తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. ముందు ముందు ఇలాంటి మాటలు మాట్లాడకూడదని హితవు పలికారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు రామస్వామి,బుద్దారెడ్డి, తిమ్మప్ప, వెంకటేష్‌చౌదరి,అరెకల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిన్ సీటు సాధించిన.. కవల పిల్లలు

**నందికొట్కూరు,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** కవల పిల్లలుగా పుట్టి పెరిగి చదువులోను ఇద్దరిది ఒకే బాట అని దాక్షాయిని, దక్షిత ఇద్దరు ఎం.బి.బి.ఎస్. సీట్లు సాధించి నిరూపించారు. పట్టణంలోని సుబ్బారావు పేటలో ఉన్న సత్యనారాయణశెట్టి, కళావతి కి నలుగురు సంతానం అందులో పెద్ద అమ్మాయి సుధారాణి పి.జి చేస్తుండంగా రెండవ సంతానమైన దాక్షాయిని, దక్షిత కవలలు,ఒక కుమారుడు ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు. కవలలు ఇద్దరు విజయవాడ శ్రీచైతన్య గోసాల నందు కోచింగ్ తీసుకొని చదివి మెడిసిన్ సీటు సాధించడంతో వారి కుటుంబంలో హర్షాతిరేకలు వెల్లివిరిసాయి. ఈ సందర్భంగా దాక్షాయిని, దక్షిత మాట్లాడుతు మా తల్లిదండ్రుల ప్రోత్సాహం, మా గురువులు అందించిన విద్యతో మెడిసిన్ సీట్లు సాధించామని, ఎంతో మంది చదువుకు ఎందుకు ఖర్చు పెడుతున్నారని మా తల్లిదండ్రులకు చెప్పారని అయిన వారు మాపై నమ్మకంతో చదివించారన్నారు. ప్రభుత్వ కళాశాలలో కోచింగ్ ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులు కూడ తమ ప్రతిభతో మెడిసిన్ లేదా ఇంజనీరింగ్ సీట్లు సాధిస్తారని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే భాగుంటుందని వారు అభిప్రాయపడ్డారు. మేము విద్య పూర్తి అయిన వెంటనే మా వంతుగా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో ముందు ఉంటామని వారు తెలిపారు.



# ఆధ్యాత్మిక ప్రవచనాల్లో ఘణపాటి రామశేషయ్య - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**- ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గురూజీ రామశేషయ్య సేవలు మరువలేనివి**

**- వైభవంగా హట్టి మునిస్వామి 44వ ఆరాధన మహోత్సవం**

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక ప్రవచనాల్లో ఘణపాటి రామశేషయ్య అని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కొనియాడారు. బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండకు వెళ్లే రహదారిలో ఉన్న హట్టి మునిస్వామి వారి 44వ ఆరాధన మహోత్సవాలు ఆదివారం వైభంగా నిర్వహించారు. ఈ మేరకు ఆరాధన సందర్భంగా 25 ఏళ్ల నుంచి ఆధ్యాత్మిక ప్రవచనాలు బోధిస్తున్నందుకుగాను గురూజీ రామశేషయ్యని మధుర ప్రవచన కోకిల బిరుదుతో సత్కరించి రజత కంకణ ధారణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గురూజీ రామశేషయ్య సేవలు మరువలేనివన్నారు. అదే విధంగా 25 ఏళ్ల నుంచి ఆధ్యాత్మిక ప్రవచనాలు బోధిస్తూ అందరిని భక్తి మార్గంలో నడిపిస్తున్న గురూజీ రామశేషయ్యను మధుర ప్రవచన కోకిల బిరుదుతో సత్కరించి రజత కంకణధారణ చేయడం శుభపరిణామన్నారు. అలాగే రామశేషయ్యతో తమ కుటుంబానికి గత 35 సంవత్సరాల నుంచి అనుబంధం ఉందన్నారు. ఆధ్యాత్మిక ప్రవచనాలతోపాటు భక్తి ప్రవచనాల్లోని సారాంశాన్ని ముక్కుసూటిగా, క్లుప్తంగా చెప్పడంలో దిట్ట రామశేషయ్య అన్నారు. అదే విధంగా దొంతా వెంకటేశ్వర్లు ఆస్తులు పొగొట్టుకుని అష్టకష్టాలను ఓర్చుకుని సైతం ఆధ్యాత్మిక బాటలో నడుస్తుండడం అభినందనీయమన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో అందరు పరుగుల జీవితం సాగిస్తున్నారని, ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



అనంతరం బీసీ రాజారెడ్డిని పూలమాలలు, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం అచలాశ్రమం వీరజానందా స్వాముల వారు, ఏవీఎస్ శర్మ, వైవీఎస్ నారాయణరెడ్డి, ఎన్ఎండి వెంకట రమణమూర్తి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# పంటల రక్షణ కోసమే హెల్ప్‌లైన్ ఏర్పాటు

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** మారుతున్న వాతావరణ పరిస్థితులు చీడపీడల బెడద రైతులకు ఆందోళనకు గురిచేస్తుంది. ఇలాంటి విపత్కర పరిస్థితుల నుండి రైతులను గట్టెక్కించడానికి హాల్ గోద్రెజ్ హెల్ప్‌లైన్ ఏర్పాటుచేసినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంసింగ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 8 ప్రాంతీయ భాషల్లో రైతన్నలకు అందుబాటులో ఉండేలా రూపొందించిన బృహత్తర కార్య క్రమం అని అభివర్ణించారు. దీని ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో చేయూత నివ్వడంతో వ్యవసాయ ఉద్పాదన మెరుగుపరచాలన్న సంకల్పంతోనే ఒక్క ఫోన్‌కాల్ దూరంలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి పనిలో రైతు కుటుంబాల అభ్యున్నతి ప్రధానమైందని రైతు కుటుంబాలు బాగుండాలన్న సాగుచేసిన పంటలు మంచిదిగుబడి కోసం సరైన సమయంలో సరైన పరిష్కారాల లభ్యత, వినియోగం తప్పనిసరి అన్నారు. వాస్తవ సమయంలో తాము ఏర్పాటుచేసిన సహాయ కేంద్రం ద్వారా రైతులు లబ్ధిపొంది సుఖవంతమైన జీవితాలు గడిపేందుకు తమవంతు హితోధికంగా సహకరించడం జరుగుతుందని బలరాంసింగ్ యాదవ్ వెల్లడించారు.

# అక్రమంగా తొలగించిన ప్రభుత్వ పాఠశాలల ఆయాలను విధుల్లోకి తీసుకోవాలి




**పత్తికొండ, సెప్టెంబరు 29, ప్రభాతవార్త**

పత్తికొండ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో అక్రమంగా తొలగించిన ఆయాలను విధులలోకి తీసుకోవాలని ఏఐటియుసి తాలుక కార్యదర్శి రంగన్న డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న వాళ్లని పనిలో నుండి దిగిపోవాలని స్థానిక రాజకీయ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా, బలవంతంగా పనిలో నుండి తొలగించారని ఈ సమస్యలపై డిఈఓ, స్థానిక ఎంఈఓ, ఆర్డీఓ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టామని అలాగే విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబుకు విన్నవించినా మా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత 15ఏళ్ల నుండి చాలీచాలని జీతాలతో స్కూలు ఆయాలుగా నెలనెలా జీతాలు రాకున్నా పస్తులు ఉండలేక అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటూ పని చేస్తున్న ఆయాలను తొలగించడం అన్యాయమన్నారు. కావున వెంటనే ఆయాలను విధుల్లోకి తీసుకోవాలన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది కార్మికులు ఉన్నారని వారికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, ఏఐటియుసి తాలుక గౌరవ అధ్యక్షులు మాదన్న, ఏఐటియుసి తాలుక కోశాధికారి ఎం సుంకమ్మ, స్కావెంజర్స్ సంఘం సభ్యులు సిద్దమ్మ, లక్ష్మీదేవి, సాలమ్మ, మాదేవి పాల్గొన్నారు.

# విశ్వనరుడు గుర్రం జాషువా....

**- ఘనంగా గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు**



**ఆదోనిలీగల్, సెప్టెంబర్29, ప్రభాతవార్త;** గుర్రంజాషువా తాను విశ్వనరుడని చాటి చెప్పిన మానవతావాది అని సాహితీస్రవంతి జిల్లా అధ్యక్షులు ఆవుల బసప్ప అన్నారు. జాషువా 129వ జయంతి సభ ఆదివారం కిడ్డీస్ హైస్కూల్‌లో అరసం జిల్లా అధ్యక్షులు కలం ప్రహ్లాద్ అధ్యఓతన చేపట్టారు. ఈ కార్యక్రమం సాహితీ స్రవంతి మరియు అరసం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. సభ అధ్యక్షులు కలం ప్రహ్లాద్ మాట్లాడుతూ జాషువా సాహిత్యం, జీవితం, అభ్యుదయ భావాలతో సాగిందన్నారు. బల్లేకల్ హైస్కూల్ హెచ్ఎం సత్య మాట్లాడుతూ జాషువా పేదరికం, వివక్ష ఎదుర్కొంటూ ఫిరదౌసి, గబ్బిలం లాంటి గొప్ప గ్రంథాలు రాసి, చీత్కారాలు పొందిన చోటే సత్కారాలు పొందిన సత్కవి అని కొనియాడారు. ఈ సందర్భంగా కవులు మాట్లాడుతూ జాషువా సాహిత్యం, సంస్కరణావాదాన్ని కొనియాడుతూ అతని ఆశయాల కోసం సమసమాజ నిర్మాణం కోసం ప్రయత్నించడమే అతనికి సమర్పించే నివాళి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కవి డా.నల్లారెడ్డి ఆలపించిన జాషువా సత్యహరిశ్చంద్ర పద్యాలు ఆకట్టుకున్నాయి. కళాకారులు చిగిళి లక్ష్మన్నయాదవ్‌కు నల్లారెడ్డి సన్మానిచారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి, అరసం సభ్యులు, అమలానాథన్, మహాదేవప్ప, స్వయం ప్రభ, సుబ్బన్న, సుధాకర్, లక్ష్మన్న, ప్రకాష్, మోహన్‌రెడ్డి, నల్లారెడ్డి, లక్ష్మన్నయాదవ్, వెంకటరమణ, సక్కిరి భాస్కర్ పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి మృతి



**సిబెళగల్, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిధిలోని బురాన్‌దొడ్డి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ఎంపిటిసి బైన్‌దొడ్డి వెంకటేశ్వరరెడ్డి(76) ఆదివారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. ఈయన గతంలో ఎంపిటిసిగా, సింగిల్‌విండో డైరెక్టర్, గ్రామంలోని కోన వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ మెంబర్‌గా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన చేపట్టిన పదవుల్లో మంచి సేవలు అందించి అందరి మన్ననలను చూరగొన్నారు. సీనియర్ నాయకుడిగా ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేశారని మండలంలోని ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు తెలిపారు. బైన్‌దొడ్డి వెంకటేశ్వరరెడ్డి మృతి విషయం తెలుసుకున్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గ్రామానికి చేరుకుని వెంకటేశ్వరరెడ్డి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ బైన్‌దొడ్డి వెంకటేశ్వరరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. అలాగే మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. వెంకటేశ్వరరెడ్డి మృతితో గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అదే విధంగా ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# శ్రీభరతమాత దేవాలయ నూతన కార్యవర్గ కమిటీ



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

నగరలోని నాగిరెడ్డి రెవిన్యూ కాలనీలో గల భరతమాత దేవాలయ కార్యవర్గ సమావేశం ఆదివారం దేవాలయంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటిలు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ తీర్మాణం మేరకు శ్రీభరతమాత దేవాలయ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటిస్తున్నట్లు తెలుపుతూ చారిత్రత్మకమైనటువంటి భరతమాత దేవాలయంలో జరిగే విశేష పూజా ఉత్సవాలు సేవా కార్యక్రమాలు ప్రతిసంవత్సరం అంగరంగవైభవంగా నిర్వహించాలని కార్యవర్గ సభ్యులకు సూచించడం జరిగింది. శ్రీభారతమాత సేవా సమితి జిల్లా అధ్యక్షులుగా సందడి మహేశ్వర్, కార్యాధ్యక్షులుగా ఎం రామసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్‌వి నారాయణరెడ్డి, కె వసుంధరమ్మ, కార్యదర్శిగా అయోధ్య శ్రీనివాస్‌రెడ్డి, సహ కార్యదర్శులుగా టి ప్రతాపరెడ్డి, ఎన్ చంద్రారెడ్డి, రామసుబ్బమ్మ, కోశాధికారిగా మల్లెల పెద్ద పుల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా జంపాల రాధిక, వై లావణ్య, శివశంకర్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, భరద్వాజ శర్మలు నియమితులయ్యారు.

# 12వ పిఆర్‌సి కమీషన్‌ను వెంటనే నియమించాలి

**: గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్**

**ఆత్మకూరు, సెప్టెంబర్29, ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు సంబందించిన 12వ పి.ఆర్.సి కమీషన్‌ను వెంటనే నియమించి 30శాతం ఐఆర్‌ను ప్రకటించి అమలు చేయాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జవహర్‌నాయక్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పాత ఆర్థిక బకాయిలు ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే చెల్లించి ఉద్యోగులపై పెట్టిన పాత కేసులు ఎత్తివేయాలని ఉపాధ్యాయులకు బోధనకు ఆటంకం కలిగించే వివిద రకాల యాప్‌లను తొలగించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. సిపిఎస్‌పై సకాలంలో తగిన నిర్ణయాలు తీసుకోని గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను దృష్టిలో ఉంచుకోని పదవతరగతి వరకు తెలుగు, ఆంగ్లం, రెండు మాద్యమాలలో విద్యాబోధన జరిగేటట్లు చూడాలని అన్నారు. కరోన మృతిచెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోని వారి సమస్యలను పరిష్కరించే విదంగా ప్రభుత్వం స్పందించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలచే విదంగా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉంటుందని వివరించారు.

# రమణ పిక్చర్ ప్యాలెస్‌లో వసతులు నిల్...

**- టికెట్ ధరలో మాత్రం ఫుల్ పైసా వసూల్....**



**గడివేముల, సెప్టెంబర్29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని రమణ పిక్చర్ ప్యాలెస్ (సినిమా థియేటర్)పై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ సినిమా థియేటర్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. సినిమా టికెట్ ధర రూ.300 పెట్టి ప్రేక్షకులకు కనీస వసతులు కల్పించని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా థియేటర్‌లో కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా బాగా లేవని, ఫ్యాన్‌లు కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. సినిమా థియేటర్‌కి సౌండ్ సిస్టం కూడా సరిగాలేదని, కానీ ప్రేక్షకుల దగ్గర నూతన సినిమాలకు రూ.300 నుంచి రూ.400 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సినిమా థియేటర్ శిథిలావస్థలో ఉందని, సినిమా థియేటర్‌లో సినిమా చూడడానికి వచ్చిన ప్రేక్షకుల బైక్‌ల పార్కింగ్‌కు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. రమణ పిక్చర్ ప్యాలెస్‌లో కనీసం బాత్‌రూమ్ వసతులు కూడా లేవని, క్యాంటీన్‌లో నాసిరకం వస్తువులు, ఫుడ్ అమ్ముతున్నారని, వెంటనే దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



**గడివేముల, సెప్టెంబర్29, ప్రభాతవార్త;** రాబోవు దశరా పండగ సందర్భాన్ని పురస్కరించుకుని త్రైత సిద్ధాంతాన్ని ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని కొరటమద్ది గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం, ఆధ్యాత్మిక గ్రంథాలపై తెలియజేశారు. ఈ మేరకు త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల పరిచయ, ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేశారు. దశ అంటే పది అని, ర అంటే నశింపజేయడం అని అర్థం, ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రియాలను యోగ మార్గంలో నశింపజేయడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దశరా పండగ యొక్క అర్థమని అందరూ తెలుసుకోవాలన్నారు. గురువులు గ్రంథాలలో రాశారని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ అధ్యక్షులు రామచంద్రుడు, కుర్వ శ్రీనివాసులు, రాఘవేంద్ర, రవి, కె.శ్రీనివాసులు, గోకారి, జగదీష్, సుజాత, హైమావతి, సుబ్బలక్ష్మి, రమణమ్మ, రంగమ్మ తదితరుఉ పాల్గొన్నారు.

# శ్రీ షిర్డిసాయిబాబా విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికలు విడుదల



**నంద్యాల టెక్కె, 29 సెప్టెంబరు, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలో వెలిసిన శ్రీ షిర్డిసాయిబాబా దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికలను ఆదివారం విడుదల చేశారు. వైసీపీ నాయకులు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఏవీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మెన్ ఎ.వెంకటరామిరెడ్డి, రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డితో పాటు పట్టణ ప్రముఖులు ముఖ్యఅతిథులుగా హాజరై ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఐదురోజుల పాటు నిర్వహిస్తున్నామని అక్టోబరు 13 నుండి ప్రారంభమయ్యే ఉత్సవాలు 17వ తేది వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనైనా సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి

**పత్తికొండ, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వ హయాంలోనైనా పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి(సబ్‌కోర్టు) ఏర్పాటు చేయాలని ఐఏయల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి సురేంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో సీనియర్ సివిల్ జడ్జికోర్టు(సబ్‌కోర్టు) ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పత్తికొండ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలోకి పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, జొన్నగిరి, దేవనకొండ, గోనెగండ్ల పోలీస్‌స్టేషన్లు మరియు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ వస్తుందన్నారు. అలాగే ఆలూరు జూనియర్ సివిల్ జడ్జికోర్టు పరిధిలోకి ఆలూరు, చిప్పగిరి, హొళగుంద, హాలహర్వి, ఆస్పరి పోలీస్‌స్టేషన్లు మరియు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లు వస్తాయన్నారు. పై పోలీస్‌స్టేషన్ల పరిధిని మరియు రెవెన్యూ డివిజన్ పరిధిని పరిగణనలోకి తీసుకునిఇ రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి(సబ్‌కోర్టు) ఏర్పాటు చేయాలన్నారు. గత 8ఏళ్ల నుంచి పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి(సబ్‌కోర్టు) కోర్టు ఏర్పాటు చేయాలని పత్తికొండ న్యాయవాదుల సంఘం ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. అక్టోబరు 1న పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామానికి సిఎం చంద్రబాబు వస్తున్నారని ఈ సందర్భంగా పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి(సబ్‌కోర్టు) కోర్టు ఏర్పాటుకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# రాష్ట్రస్థాయి పోటిలకు శ్రీశైలం బి.సి.గురుకుల విధ్యార్థులు



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్29, ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి ఆటల పోటిలకు శ్రీశైలం మహాత్మజ్యోతిబా పూలె బి.సి వసతి స్కూల్ బాలుర శ్రీశైలం విధ్యార్థులు 7 మంది పోటిలకు ఎంపిక కావడం జరిగిందని శ్రీశైలం బి.సి.గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు బి.జవహర్ తెలిపారు. 68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ కర్నూలు జిల్లాస్థాయి ఆటల పోటిలు ఈ నెల 26వ తేదిన జరిగాయాని శ్రీశైలం గురుకుల విధ్యార్థులు సత్తాచాటారని పేర్కన్నారు. ఎన్నడూ లేని విధంగా ఒకె పాఠశాల నుండి అద్లెటిక్స్‌లో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అని చెప్పారు. అదే విధంగా 100మీ, 200మీటర్ల పరుగు పందేంలో సాయినితీష్, 200మీ, 800మీటర్ల పరుగు పందేంలో పవన్, హైజంప్‌ల లక్ష్మినారాయణ, షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో మణితేజలు విబాగాల్లో విధ్యార్థులు ఎంపిక కావడం జరిగిందని అన్నారు. గురుకులం విధ్యార్థులు అయా విబాగాల్లో మంచి ప్రతిభ కనబరిచినందుకు ప్రధానాచార్యులు బి.జవహర్ పి.ఇ.టి.లు రాధకృష్ణ, సుధాకర్, తిమోతి, ఇతర ఉపాధ్యాయులను, విధ్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లడుతూ విధార్థులకు మంచి విధ్యాతోపాటు, ఆరోగ్య సంరక్షణ, ఆటల పోటిల్లో తర్ఫిదు ఇస్తూ చిన్నతనం నుండే భవిషత్‌కు పునాది వేయడం జరుగుతుందని వ్యాక్యనించారు. నాటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దడం తమ వంతు కృషి చేయడం జరుగుతందని వివరించారు. తమ స్కూలు విధ్యార్థులు ప్రతిభను కనబరచడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

# దేవరగట్టులో ప్రత్యేక పూజలు

**ఆలూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఆలూరు నియోజకవర్గంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో శ్రీ మాల మల్లేశ్వర స్వామికి అర్చకులు మల్లయ్య స్వామి, మహేష్ స్వామిలు స్వామి వారికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ తదితర విశిష్ట పూజలు నిర్వహించారు. ప్రతి ఆదివారం, అమావాస్య రోజున ఆంధ్రా భక్తులే కాకుండ కర్ణాటక రాష్ట్రం నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి తమ మొక్కుబడులను తీర్చుకుంటున్నారు. భక్తులతో దేవరగట్టు ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్29, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీ వేంకటేశ్వర ఆర్ట్సు అకాడమీ నెల్లూరు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపతి స్తుతి ,చంద్రచూడ శివశంకర పార్వతి, శివతాండవ స్తోత్రం, ఓంకారనాదం నమ:శివాయ, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు మీనాక్షి, కీర్తి, వైష్ణవి, శ్రావణి, భువనేశ్వరి, భవ్య, తేజస్విని, హర్షిణి, దర్శిని తదితరులు నృత్యప్రదర్శన చేసారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# నేడు పట్టణంలో షేక్షావలి, షాషవలి దర్గా ఉరుసు మహోత్సవ వేడుకలు

**: అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తాదులు**

**: భక్తులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్న ముజవర్ మహ్మద్ యూసుఫ్ హసేన్, షంషాద్‌బి**





**ఆత్మకూరు, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** నేడు పట్టణంలో షేక్షావలి, షాషవలి దర్గా ఉరుసు మహోత్సవ వేడుకలకు భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మహిమానత్వాని పొందే విదంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ముజావర్ మహ్మద్ యూసుఫ్ హుసేన్, షంషాద్‌బిలు ఆదివారం విలేకరులతో ప్రత్యేకించి మాట్లాడారు.. ఈనెల 29వతేది నుంచి పట్టణంలోని పెద్ద కబెళ వీదిలో వెలసిన దర్గా పీఠాదిపతులు ముఖ్య అతిధులుగా హాజరైయారని తెలిపారు. 35వ జెండా నిసాన్ ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు పట్టణంలో ఉరుసు కార్యక్రమాలు పెద్దఎత్తున్న కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలు 1వతేది వరకు కొనసాగించే విదంగా మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తు నమ్ముకున్న వారు భక్తిని చాటుకునే విదంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఉరుసు సందర్బంగా అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్న భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని కులమతాలకు అతితంగా ఈ ఉరుసు కార్యక్రమం చేపట్టం హర్శించదగ విషయమన్నారు. అందరం కలసి మెలసి ఉండి పట్టణంలో 35 సంవత్సరాలుగా షాషవలి, షేక్షావలి దర్గా ఏర్పాడిందని వివరించారు. భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్న ఈ మహోత్సవ వేడుకలకు హిందువు, ముస్లిం ఇతర భక్తులందరు ఏకమై దర్గాను సందర్శించి మొక్కుకున్న వారికి సమస్యలు పరిష్కరించేందుకు హాజరత్ వారి అనుగ్రహం వలన పరిష్కరానికి ఈ వేడుకలు కొనసాగిస్తున్నామని అన్నారు. అందరి సహకారంతో ముందుకు వెళ్తున్న దర్గా తరపున పీఠాధిపతులు భక్తులకు, ప్రజలకు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చేతి వృత్తులను విస్మరిస్తున్న పాలక ప్రభుత్వాలు

**- రాష్ట్ర చేతి వృత్తి సమాఖ్య కార్యదర్శి రామాంజినేయులు**



**కోడుమూరు,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేతి వృత్తులను విస్మరిస్తున్నాయని రాష్ట్ర చేతి వృత్తుల సమాఖ్య కార్యదర్శి రామాంజినేయులు అన్నారు. ఆదివారం స్థానిక స్నేహ వినాయక కళ్యాణ మండపంలో జిల్లా చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా సమితి సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మూడు పర్యాయలుగా పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం చేతి వృత్తులను ఆదుకోవడంలో ఘోరంగా విఫలమైందన్నారు. దీంతో మారుతున్న కాలానుగుణంగా చేతి వృత్తులపై జీవనం సాగిస్తున్న కుటుంబాలు వీధిన పడుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రోజులలో చేతి వృత్తులపై ఆధునాతన పద్ధతుల్లో ఉత్పత్తులను తయారు చేస్తేనే వాటికి ఆదరణ లభిస్తోందన్నారు. అందుకే వాటికి పాలక ప్రభుత్వాలు వారి వృత్తికి అవసరమయ్యే పనిముట్లకు బ్యాంకుల నుంచి పూర్తి శాతం సబ్సిడీపై ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కాగా గత ప్రభుత్వంలో చేతి వృత్తులకు ఏడాదికి ఒక సారి మాత్రమే పది వేల రూపాయలను అందించిందని, అయితే ఆ విధమైన సహాయం వారికి ఏమాత్రం ఉపయోగ పడలేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంద రోజులు దాటినా ఇంత వరకు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాలయాపన చేస్తున్నారన్నారు. ఇంత వరకు కేవలం పెరిగిన ఫించన్ సొమ్ము ప్రజలకిందిస్తూ ప్రచారాలు చేసుకుంటున్నారు తప్పా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం లేదన్నారు. రాబోయే రోజులలోనైనా టీడీపీ ప్రభుత్వం చేతి వృత్తులను ఆదుకునేందుకు అవసరమయ్యే ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి గిడ్డయ్య,కోడుమూరు సిపిఐ నాయకులు బి.క్రిష్ణ,బి.రాజు,చేనేత సంఘం నాయకులు మాధవస్వామి,వెంకటేశ్వర్లు,సోమోహన్,జిల్లాలోని ఆయా మండలాల నుంచి చేతి వృత్తుల సంఘం నాయకులు రంగప్ప,కారన్న, విజయ్, ఒబులేషు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ వరల్డ్ బుక్ ఆఫ్ టాలెంట్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకున్న కర్నూల్ మెజీషియన్ కేడీజే బాబు



**కర్నూలు ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** జాతీయస్థాయిలో మ్యాజిక్ ద్వారా మోటివేషన్ ఉపన్యాసాలు ఇస్తూ నా కర్నూలుకు చెందిన మాజీ ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త మరియు ఇంద్రజాలికుడు న్యూఢిల్లీలోని రామ్ కేదార్నాథ్ ఆడిటోరియంలో ఇండియన్ బ్రదర్ ఫుడ్ ఆఫ్ మెజీషియన్ ఆధ్వర్యంలో ఈనెల నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాజిక్ ఫెస్టివలను జాదు ఉత్సవ్ 2024 అనే పేరుతో ఢిల్లీ లో నిర్వహించారు వివిధ దేశాల నలుమూలల నుంచి వచ్చిన మెజీషియన్ లు మోటివేషన్ స్పీకర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా కర్నూలుకు చెందిన ప్రముఖ మెజీషియన్ మోటివేషన్ స్పీకర్ కే డి జె బాబును ప్రపంచ బుక్ ఆఫ్ టాలెంట్ రికార్డ్ లో పథకం మరియు ధ్రువీకరణ పత్రం వరల్డ్ బుక్ ఆఫ్ టాలెంట్ రికార్డు చైర్మన్ ప్రశాంత్ చేతుల మీదుగా అందుకున్నారు అధికంగా దేశ విదేశ ఇంద్రజాలికులు పాల్గొన్నారు ఈ ఫెస్టివల్ లో ఇంద్రజాలకులు మ్యాజిక్ అనేది మనం జీవించటానికే కాక మ్యాజిక్ ద్వారా మోటివేషన్ చేయడం వల్ల ఎంతమంది విద్యార్థుల జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దవచ్చు అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు అంతర్జాతీయ జాతీయ ఇంద్రజాలకుల నుంచి అభినందనలు పొందాడు గత 20 సంవత్సరాలుగా మ్యాజిక్ టాలెంట్ తో మోటివేషన్ ఉపన్యాసాలు ఇస్తూ గత రెండు సంవత్సరాలుగా 11 రాష్ట్రాలలో పిల్లల భవిష్యత్తుపై మోటివేషన్ ప్రోగ్రాములు ఇస్తూ 90 కి పైగా విద్యార్థులకు ఉపన్యాసాలు ఇచ్చారు ఈ విషయం తెలుసుకొని పలువురు మెజీషియన్లు స్పీకర్లు కేడీ జె బాబును అభినందించారు

# నేడు నగరపాలకలో వినతుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం తెలిపారు. నగర పాలకకు సంబంధించిన ఏవైనా స్థానిక సమస్యలుంటే ఆర్జీలు ఇవ్వగలరని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి నిర్వహించే ఈకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జగన్ హిందూ మనోభావాలను గౌరవించాలి

**– టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న**



**పెద్దకడుబూరు,సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లేటప్పుడు డిక్లరేషన్ ఇచ్చి హిందువుల మనోభావాలను కాపాడాలని టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో కల్తీ జరిగిందని అందరు చెబుతున్నా వైసిపి నాయకులు మాత్రం ఏమీ జరగలేదని ఎదురుదాడి చేయడం బాధాకరమన్నారు. వైసిపి హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యత పాటించి ఉంటే ఇప్పుడు వైసిపి నాయకులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది కాదన్నారు. డిక్లరేషన్ విషయంలో వైసిపి నాయకులు రాద్ధాంతం చేయడం తగదన్నారు. స్థానిక వైసిపి నాయకులు తిరుమలలో జరుగుతున్న లడ్డూ విషయంలో పూర్తి విషయాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండ ఉండేందుకు సిఎం చంద్రబాబునాయుడు కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు కృషి చేస్తున్నారన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్29, ప్రభాతవార్త:**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సీఐ రమేష్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ రక్తదానం చేయడమంటే ఒక మనిషి ప్రాణాన్ని కాపాడినట్లేనని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన యువకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విష్ణు, శ్రీరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉసేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# అపుస్మా ఆలూరు యూనిట్ జనరల్ బాడీ మీటింగ్ విజయవంతం

**హోళగుంద, సెప్టెంబర్29, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన హోళగుందలోని నేతాజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో జరిగిన అపుస్మా ఆలూరు యూనిట్ జనరల్ బాడీ మీటింగ్ విజయవంతంగా ముగిసిందని నేతాజీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గోపినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపుస్మా యూనిట్ జనరల్ బాడీ మీటింగ్‌కు ముఖ్య అతిథులుగా అపుస్మా లీగల్ సెల్ స్టేట్ మెంబర్ నాగార్జున, కర్నూలు జిల్లా వైస్ ప్రెసిడెంట్ రఘునాథ్, కర్నూలు జిల్లా జాయింట్ సెక్రటరీ గురునాథ్, ఎమ్మిగనూరు యూనిట్ మహబూబ్, ఆదోని యూనిట్ సెక్రటరీ గిరి రాజులు, రామలింగయ్య, రఘురామ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన మరియు ప్రవర్తన ఎలా ఉండాలో అలాగే విద్యార్థులకు పాఠశాల నుంచి ఇంటికి వెళ్లినప్పుడు తల్లిదండ్రులు విద్యార్థులు ఎలా ఉండాలో పలు అంశాల పై చర్చించారు. అలాగే పాఠశాలలో మౌలిక సదుపాయాలు, బస్సు కండిషన్, ఆటో కండిషన్స్ పై చర్చించారు. ఏ పాఠశాల అయిన విద్యార్థులకు లోటు రానివ్వకుండా చూసుకోవాలని వారు సూచించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించే విధంగా అందరు కలిసికట్టుగా ఉండి తమ తమ పాఠశాలల సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# చేయూత సంస్థ ఆపన్నహస్తం..

**– బాధిత కుటుంబానికి రూ.22వేలు ఆర్థిక సహాయం**

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 29,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పెద్దకడుబూరులో మంచోది గొబ్బు శాంతిరాజు కుటుంబానికి చేయూత సంస్థ అపన్నహస్తం అందించారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో శాంతిరాజు గుడిసె పూర్తిగా కాలిపోయింది. సమాచారం తెలుసుకున్న చేయూత సంస్థ సభ్యులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి చేయూత సంస్థ తరుపున రూ.22వేలు నగదును చేయూత సంస్థ నిర్వాహకులు,ఉపాధ్యాయులు ప్రసన్న రాజు, నందవరం జడ్పిటిసి సభ్యులు నిఖిల్ చక్రవర్తి,సభ్యులు ప్రవీణ్,సుధాకర్,ప్రకాష్,జైభీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకులు బుజ్జిబాబు తదితరులు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో శాంతిరాజు గుడిసె పూర్తిగా కాలిపోయిందని ఇంట్లో ఉన్న కట్టుబట్టలు తప్ప వారికి ఏమీ లేవనే విషయాన్ని తెలుసుకుని తమ సంస్థ తరుపున తమకు తోచిన సహాయం అందించడం జరిగిందని తెలిపారు. సాటివారు ఇబ్బందుల్లో ఉంటే మానవతా దృక్పథంతో వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్తులో కూడా తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శాంతిరాజు,సురేష్,పెద్దకడుబూరు జైభీమ్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దుబ్బన్న,రవి,ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం

**– టీడీపీ నాయకుడు ఉలువల ప్రసాద్**

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో నివసించే ప్రజలు ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కొలిమిగుండ్ల టీడీపీ యువనాయకులు ఉలువల ప్రసాద్ అన్నారు. ముఖ్యంగా రోడ్డు పక్కన నివసించే ప్రజలు చెత్తను, కాగితాలను రోడ్డు మీద పెట్టి నిప్పంటించారదని అవి కాలిపోయిన తరువాత వచ్చే బూడిద గాల్లో కలిసి తిరిగి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తాయని కావునా రోడ్డు మీద చెత్త కాగితాలను కాల్చరాదని ఆయన సూచించారు. మండల కేంద్రమైన కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్, గ్రామ సచివాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్మికులు బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఉరుసుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం

**– సర్పంచ్ కురువ చాముండేశ్వరి**



**హోళగుంద, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన షేక్షావలి, షాషావలి ఉరుసును పురస్కరించుకుని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి, యువనేత దర్గాప్ప, ఎస్.కె.గిరిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన హజరత్ షేక్షావలి, షాషావలి ఉరుసును పురస్కరించుకుని గ్రామంలో తాగునీరు, విద్యుత్ దీపాలు, వచ్చే భక్తులకు వసతి గదులు, అన్నదాన కార్యక్రమం వంటి మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భక్తులకు ఉచితంగా నీరు, వైద్యం, అన్నదాన కార్యక్రమం వంటివి ఏర్పాటు చేస్తున్నమన్నారు. గ్రామంలో రోడ్ల పై పారిశుద్ధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. స్తానిక బస్టాండ్ నుంచి దర్గా పరిసర ప్రాంతాల్లో అన్ని రోడ్ల పై పంచాయతీ సిబ్బందితో క్లీనింగ్ చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

# మతోన్మాద ఫాసిస్టు శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం

**వెలుగోడు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



మతోన్మాద ఫాసిస్ట్ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం బ్రహ్మణీయ హిందు ఫాసిస్టు దాడులకు హత్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి వై నరసింహులు పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధన 152వ అవిర్బావ దినోత్సవం, కుల నిర్మూలన అచరణాత్మక కార్యక్రమాల వారోత్సవంలో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో వెలుగోడులో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించడం జరిగింది.కార్యక్మానికి అఖీల భారత రైతుకూలి సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కా మ్రేడ్ బి ఆనంద్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి వై నరసింహులు మాట్లాడుతూ భారతదేశంలో నిచ్చెనమెట్ల లాగ ఉన్న కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రతి సహగమనం వ్యతిరేకంగా స్త్రీలకు విద్యను అందించాలన్న తన లక్ష్యంతో సావిత్రిబాయి పూలే విద్యనేర్పించి చైతన్యపరచడం కోసం సత్యశోధన అనే సంస్థను ఏర్పాటు చేసి కుల నిర్మూలన ఆచరణాత్మక కార్య క్రమాలను మహాత్మ జ్యోతిరావు పూలే ముందుకు తీసుకువచ్చి అనేక చైతన వ్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కులం పేరుతో మతం పేరుతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీల కులాలపై దాడులు హత్యలు కొనసాగిస్తున్న స్థితిలో మహాత్మ జ్యోతిరావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్, నారాయణ గురు, పెరియార్ వంటి మహనీయుల బ్రహ్మణనిజంపై చేసిన పోరాటాల నుండి సమ సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు విప్లవకారుల నాయకత్వంలో జరిగిన విరోచిన పోరాటాల స్పూర్తితో బ్రహ్మణీయ హిందుత్వ ఫాసెస్ట్ శక్తులపై పోరాటం తీవ్రతరంచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అఖీలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం గోపాల్, మండల నాయకులు లాలునాయక్, అంకన్న, సూర్య నారాయణరెడ్డి, కృష్ణ, బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..!



**తుగ్గలి,సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆర్ఎస్ పెండేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93లో పదవ తరగతి విద్యాసంవత్సరానికి సంబంధించి పూర్వ విద్యార్థులు ఆదివారం పత్తికొండ పట్టణంలోని ఆ పాఠశాల పూర్వ విద్యార్థి ప్రతాప్‌రెడ్డి స్వగృహంలో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నవంబరు 3వ తేదీన ఆదివారం ఉదయం 9గంటలకు ఆర్ఎస్ పెండేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ కలయిక సమావేశాన్ని దాదాపు 31సం॥ల తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అయితే తమ తోటి విద్యార్థులు 12మంది తమ మధ్యలో లేరని వారు ఇప్పటికే వివిధ కారణాల వల్ల స్వర్గస్తులయ్యారని వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగిందన్నారు. ఇక మిగిలిన విద్యార్థులందరూ తప్పనిసరిగా నవంబరు 3వ తేదీ జరిగే పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ కలయిక సమావేశానికి తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం హాజరైన పూర్వ విద్యార్థులందరికి చక్కటి విందు భోజనాన్ని ఏర్పాటు చేసిన ప్రతాప్‌రెడ్డి కుటుంబానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుభాష్ చంద్రబోస్,రామయ్య,తిరుపాల్ నాయుడు,ప్రతాప్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మార్కండేయులు,చాంద్‌భాష, ఈశ్వరయ్య,చాణిక్య, నాగేంద్ర,రంగన్న, లక్ష్మిరెడ్డి, మహేష్‌రెడ్డి,లక్ష్మీకాంత్‌రెడ్డి,సుధాకర్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈపంట నమోదు సూపర్ చెక్...

**– ఏఓ పవన్ కుమార్**



**వెలుగోడు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ఈఖరీఫ్ 2024 వెలుగోడు మండలంలో రైతులు సాగుచేసిన పంటలను ఈ పంట నమోదు పూర్తి చేసిన రికార్డులు సూపర్ చెక్ కొరకు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్‌కు 770 రికార్డులు రాగ వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి ధృవీకరించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈపంట నమోదు పక్కగా జరిగిందని రైతులు ఏ సర్వే నంబర్‌లో ఏ పంట సాగుచేశారు ఏ రకం సాగు పద్దతి, అలాగే నీటి ఇరిగేషన్ పద్దతి మొదలగు వాటిపై సూపర్ చెక్ నిర్వహించడం జరిగింది. ఈసూపర్ చెక్ నందు రైతులు ఏవైనా ఈపంట నందు మార్పులు చేసుకోవడానికి అవకాశం ఉందని ఏఓ పవన్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఓ పవన్‌తో పాటు మాధవరం విస్తరణ సిబ్బంది నాగలింగం పలువురు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి

**– డాక్టర్ మనోజ్‌కుమార్**




**ఆదోని అర్బన్,సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** మన ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని మధు హాస్పిటల్ ఎండి డాక్టర్ మనోజ్‌కుమార్ తెలియజేశారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మధు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించి హార్ట్‌ఎటాక్ ఎందువలన వస్తుందో ప్రజలకు క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా హాస్పిటల్ స్టాఫ్ ద్వారా ఒక స్కిట్ మాదిరి ప్రిపేర్ చేయించి వారి ద్వారా పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల మరియు భీమాస్ కూడలిలో ప్రదర్శించారు. ఈ సందర్బంగా మధు హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పుడున్న ఆహార అలవాట్లు,అతిగా మద్యం సేవించడం వలన హృదయ సంబంధిత అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రతిరోజు జాగింగ్, వాకింగ్ చేయడం ఎంతో అవసరమని మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని మన ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించే పరిస్థితి వస్తుందన్నారు. ఇది ప్రతిఒక్కరు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఇది ప్రజలందరికి తెలిసేలా మధు హాస్పిటల్ ఆద్వర్యంలో డాక్టర్ మనోజ్‌కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలో ర్యాలీ నిర్వహించి వివిధ ప్రాంతాలలో అందరికీ తెలిసే విధంగా క్షుణ్ణంగా వివరిస్తున్నామని వారు తెలియజేశారు. హార్ట్‌ఎటాక్ సంబంధించిన వైద్యం గతంలో వేరే దూర ప్రాంతాలకు వెళ్లి చేయించుకునే పరిస్థితి ఉండేదని హార్ట్ ఎటాక్ వచ్చిన సమయంలో నిర్లక్ష్యం చేయకుండ సరైన సమయానికి హాస్పిటల్‌కు తీసుకెళ్తే ప్రమాదం తప్పుతుందని వారు గుర్తుచేశారు. ఇప్పుడు మన ఆదోని పట్టణంలోనే మధు హాస్పిల్‌లోనే హార్ట్‌ఎటాక్ సంబంధిత వైద్యం అందిస్తున్నామని ఆరోగ్యశ్రీ కూడా దీనికి వర్తిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాల్టిలో జరుగుతున్న అవినీతిపై సిబిఐ తో విచారణ చేపట్టాలి




**నందికొట్కూరు,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు వెంటనే సిబిఐ తో విచారణ చేపట్టాలని సి.పి.యం. నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్గ వర్గ సభ్యుడు ఎం.నాగేశ్వర్‌రావు, పి.పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతు మున్సిపాల్టిలో వర్గాలు ఏర్పడి ఎవరికి తోచిన రీతిలో వారు తీర్మానాలు చేసుకుంటున్నారని, ప్రజా సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదని, దాదాపు రూ.9 కోట్ల నిధులు మంజూరు చేశారని పనులు కాలేదని ఆ నిధులు ఏమయ్యాయో విచారణ చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. పాలకులు తమ ఇష్టానుసారంగ కార్మీకుల పేర్లతో తమ అనుచరులను చేర్చి మున్సిపాల్టి ధనాన్ని విచ్చలవిడిగా దోచుకుంటున్నారని, దీనిపై తక్షణమే విచారణ చేపడితే వాస్తవాలు బయటికి వస్తాయని వారు తెలిపారు. పాలక వర్గాలు ఇష్టాను సారంగా మున్సిపల్ కార్యాలయాన్ని మార్చేందుకు గతంలో తీర్మానాలు చేశారని, పట్టణ బయటికి మార్చితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారని కావున కార్యాలయం మార్చే నిర్ణయాన్ని ఉపసంహ్మరించుకోవాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు రూరల్ కార్యదర్శి నాగన్న, డివైయఫ్ఐ పట్టణ అధ్యక్షుడు డి.బాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మహార్యాలీ




**కర్నూలు విద్య, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లాలోని ఇతర హిందూ ధార్మిక, సామిజిక సంస్థలను, అశేష హిందూ సమాజాన్ని కలుపుకొని హిందూ ఆలయాల్లో జరుగుతున్న అనేక దోషాలను తొలగించాలని కోరుతూ కొండారెడ్డి బురుజు నుండి కలెక్టరు కార్యాలయం వరకు మహార్యాలీ ధర్నా నిర్వహిస్తున్నట్లు కెసికెనాల్ పక్కనున్న శ్రీవరసిద్ధి వినాయక మందిరం, వినాయక ఘాట్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో విశ్వహిందూ పరిషత్ దక్షణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య విశేష సంపర్క ప్రముఖ్ తూము కుంట ప్రతాప్‌రెడ్డి, కోశాధికారి సందడి మహేష్, జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి, కార్యదర్శి మాళిగి భానుప్రకాష్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ఆలయాలపై, సంబంధిత సంస్థలపై ప్రభుత్వ అజమాయిషి ఉండడం వల్ల ఇటువంటి అపచారాలు జరుగుతున్నాయని హిందూ దేవాలయాలపై ప్రభుత్వ అధిపత్యాన్ని పూర్తిగా హిందూ సమాజానికి అప్పగించాలని డిమాండ్ చేస్తు ఈర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు అయోధ్య శ్రీనివాసరెడ్డి, భూపాలాచారి, గుడా సుబ్రమణ్యం, కటకం రామకృష్ణ, ఈపూరి నాగరాజు, ప్రభాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహాశీల్దార్ చంద్రశేఖర్ బదిలీ

**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

జూపాడుబంగ్లా మండల డిప్యూటీ తహాశీల్ధార్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్ బదిలీ అయారు. ఆయనను డోన్ తహాశీల్ధార్ కార్యాలయానికి బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు చేశారు. డోన్‌లో డిప్యూటీ తహాశీల్ధార్‌గా పనిచేస్తున్న సత్యదీప్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. అదే విధంగా మండల సర్వే షాహనా పర్వీన్‌ను బండిఆత్మకూరు తహాశీల్ధార్ కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# రాష్ట్రం అల్లకల్లోలం సృష్టించటమే కాలకేయుల నాయకుడు జగన్ ఆలోచన



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** డిక్లరేషన్ మీద సంతకం చేయడం ఇష్టంలేని జగన్ తిరుపతి పర్యటన రద్దుచేసుకొని చంద్రబాబు అడ్డంకులు సృష్టించారని నిందలు వేయడం జగన్ అవివేకం. ఇదేం హిందూమతం, ఇదేం దేశం అని జగన్ మాట్లాడడం చాలా దారుణమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అన్నారు. ఎస్సీ, ఎస్టీల గురించి అడిగే హక్కు జగన్‌కు లేదని మాస్క్ అడిగినందుకు డా.సుధాకర్‌ను హత్యచేయడం, ఎస్సీ డ్రైవర్‌ను వైసీపీ ఎమ్మెల్సీ హత్యచేసి డోర్ డెలివరీ చేయడం, వైసీపీ దళిత ఎంపీలను బయట నిలబెట్టడం జగన్ ఎస్సీల గురించి మాట్లాడడం దివాళకోరు రాజకీయానికి నిదర్శనమన్నారు. ఈసారి ప్రజలు ఒక్క సీటు కూడ ఇవ్వకుండా రాష్ట్ర బహిష్కరణ శిక్ష విధిస్తారని హెచ్చరించారు.

# వానరానికి (కోతి) అత్యంత క్రియలు

**నందికొట్కూరు,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:**



పట్టణంలోని పటేల్ సెంటర్‌లో ఆదివారం బొలోరో వాహానం తగిలి వానరం(కోతి)మృతి చెందింది. ఈ విషయం తెలిసిన వెంటనే శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి సేవా సమితి ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డా. దేశెట్టి శ్రీనివాసులు, అరుణ్, నారాయణ, రవి, జగదీష్.వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరు 3న శ్రీవీరభద్ర ఉమామహేశ్వరస్వామివారల అర్చకుల వసతిగృహాం ప్రారంభం

**పగిడ్యాల, సెప్టెంబరు 29,ప్రభాతవార్త**



పగిడ్యాల కోటవీధిలోని ప్రసిద్ధిచెందిన అతిపురాతనమైన శ్రీవీరభద్ర, ఉమామహేశ్వరస్వాములవారలకు సంబంధించిన అర్చకుల కోసం నిర్మించిన వసతిగృహాం అక్టోబరు 3 వతేదీన ప్రారంభిస్తున్నట్లు నిర్మాణ కర్త బొగ్గుల శివారెడ్డి ఆదివారం సాయంత్రం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలకు సంబంధించిన అర్చకులకు వసతిగృహంలేనందున ఇబ్బందులను దృష్టిలోవుంచుకుని ఆలయాల సమీపంలో వసతిగృహాం నిర్మాణం చేపట్టడం జరిగిందనీ తెలిపారు. పూర్వపు స్థలదాత కీ.శే.బొబ్బిటి సంజీవరెడ్డి, ప్రస్తుత స్థలదాత కీ.శే.కర్ణం జయరామిరెడ్డి కుమారులు వసతిగృహాం నిర్మించేందుకు స్థలం ఉచితంగా ఇచ్చారన్నారు. వసతిగృహాం నిర్మాణం బొగ్గుల శారదమ్మ, భర్త బొగ్గుల శివారెడ్డి, శ్రీమతి కాచిరెడ్డి మాదవిలత, హరినాథ్‌రెడ్డి, (న్యూజిల్యాండ్) భక్తుల విరాళాలతో అర్చకుల కోసం వసతిగృహాం నిర్మాణం చేపట్టడం జరిగిందనీ బొగ్గుల శివారెడ్డి తెలిపారు. అక్టోబరు 3వతేదీన ప్రముఖులచేత ప్రారంభిస్తున్నామనీ అందరు పాల్గొని జయప్రదం చేయాలనీ బొగ్గుల శివారెడ్డి కోరారు.

